# శ్రీసత్యసాయి బాబా ఆశీర్వాదం ప్రజలపై ఉండాలి




**మాజీ మంత్రితో కలిసి నూతన ఆలయాన్ని ప్రారంభించిన ఉప్పల వెంకటేష్.**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి నూతన ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్ తో కలిసి పాల్గొన్న మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ సత్య సాయి బాబా ఆశీర్వాదంతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ఉప్పల వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్,మాజీ జడ్పిటిసి నరసింహ దారమోని గణేష్, సుశీల, వహీద్ శేఖర గౌడ్, శ్రీనివాసులు, రవి జ్యోతయ్య వెంకటయ్య దేవయ్య కృష్ణ ఖాజా మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులతో కలిసి పాల్గొనడం జరిగింది.

# పీర్ల సొమ్మును కాజేసి కటకటాల పాలైన ప్రబుద్ధులు

**చేదించిన పోలీసులు**

**రావుల గిరిధర్ ఐపీఎస్**

**దొంగతనం చేసిన వ్యక్తి ఫిర్యాదు చేసిన వైనం**

**9.310 కిలోల వెండి ఆభరణాలు 13.5 కిలోల ఇత్తడి పీర్లు. ఆల్టో కార్.బజాజ్ డిస్కవర్ బైక్ స్వాధీనం**




**అగ్ని ద్వారా న్యూస్ చిన్నంబావి మండలం.** మంత్రాలు జాతకాలు వంటివి చేసి వచ్చే సంపాదనతో తృప్తి చెందక దేవుళ్ళ సొమ్ము కాజేసి తిరిగి జాతకం చెప్పి తన మహిమతో సొమ్ములు గుర్తించినట్టు ప్రజలను నమ్మించి దగా చేయడానికి కుట్రచేసిన నిందితులు పోలీసులకు దొరికిపోయారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ గారు వివరాలు వెల్లడించారు చిన్నంబావి మండలంలోని బెక్కెం గ్రామంలో 7.10.2025 నాడు తెల్లవారుజామున 2.30. నిమిషాల సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పీర్ల దావిడిలో ఉన్న ఇత్తడి పీర్లు.8. వెండి గొడుగులు 20.ఉయ్యాలలు 8.చైన్లు 4.కాంటా లు 10 గుర్రాలు.5 దొంగతనం చేసినారు. వాటి విలువ 2.16.000అని దరఖాస్తు రాగా కేసు సి 107/2025యు/ఎస్ 331(4) 305.217.324(4)బంగారం బి. హెన్.ఎస్. నమోదు చేశారు నేరం చేసిన విధానం నేరస్తులు తేదీ 21.9.2025 అమావాస్య రోజున మధ్య రాత్రి పీర్ల చవిడు ఉన్న తాళం తీసి చెక్కపేటలో కట్టి ఉంచిన పేర్లను మరియు వెండి ఆభరణాలను దొంగిలించి ఫిర్యాదారుడు నేరస్తుడి కారులో పెట్టుకుని అనంతరం పీర్ల దావిడి తాళం వేసి పాషా అడ్డాకల్ మండలం. కందుకూరులో ఉన్న తన ఇంటిలో పెట్టుకున్నాడు మరల వారు దొంగతనం చేసిన విషయం గ్రామస్తులకు ఎవరికి తెలియకపోవడంతో ఎలాగైనా గ్రామస్తులు తెలియజేయాలని తేదీ 7 .10.2025 రోజున తెల్లవారుజామున రెండు గంటల 30 నిమిషాల సమయంలో నేరస్తులు కలిసి తాళం తీసి పీర్ల చావిడిలో వస్తువులను చిందర వందనం చేసి సీసీ కెమెరాలు పగలగొట్టి పోలీసుల కుక్కలు గుర్తుపట్టకుండా ఉండాలని పీర్ల దావీదు ముందు తెచ్చుకున్న కారంపొడిని చల్లి అటు నుంచి ఇటు ఇంటికి వెళ్లిపోయి ఎవరికి అనుమానం రాకుండా పీర్ల చావిల్లో దొంగతనం జరిగిందని పోలీసుల వారికి తప్పుడు దరఖాస్తు ఇచ్చారు. నేరస్థుని పట్టుకున్న విధానం జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వెంటనే వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి పాషా అతని స్నేహితులను మరియు గ్రామంలోని ఇతర పేర్లు పెట్టి వారిని కొంతమంది గ్రామస్తులను వివిధ కోణాల్లో తమదైన శైలిలో విచారణ చేయగా నేరస్థుడు పాషా అనుమానం రాగా విచారించగా అతను నేరం చేసినట్టు ఒప్పుకోవడం జరిగింది. తర్వాత అతని వద్ద దొంగలించిన సొత్తును స్వాధీన పరుచుకుని అరెస్టు చేయడమైనది రిమాండ్ కు తరలించడం జరిగింది. నేరస్తుల వివరాలు షామీర్ పాషా. మందడి శివకృష్ణ.వనమాల మురలీధర్ అనుకలి మహేష్.అందరిది బె క్కం గ్రామం చిన్నంబావి మండలం ఈ కేసును చేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సిఐ కృష్ణయ్య.సిసిఎస్ ఎస్ఐలు రామరాజు.జయన్న.చిన్నంబా ఎస్సై జగన్మోహన్.వనపర్తి పట్టణ రెండో ఎస్ఐ. శశిధర్ క్లుష్టిమ్ ఎస్సై రవి సాగర్ పోలీస్ సిబ్బందిని ఎస్పీ క్యాష్ రివార్డ్ అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

# మద్యం ప్రియులు జరభద్రం

**జిల్లాలో బెల్ట్ షాపులు ఎక్కడ లేవు సార్...**

**ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**జిల్లాలో ఎక్సైజ్ శాఖ ద్వారా నిర్వహించబడే మద్యం దుకాణాల టెండర్ల లైసెన్స్ గడువు దగ్గర పడుతుంది. మరో రెండు సంవత్సరాలకు గాను కొత్తగా ఒకవైపు మద్యం దుకాణాలకి దరఖాస్తులకు ఆహ్వానం పలికింది. టెండర్ వేసిన షాపులకు రేపు ఎవరికి వస్తుందో ఎవరికి రాదు తెలియనీ పరిస్థితి.నిన్న మొన్నటి వరకు దసరా సందడి, అందులోనే స్థానిక సంస్థలు ఎన్నికల కోలాహలం నెలకొనడంతో జిల్లాలో కల్తీ మద్యం అమ్మకాలు ఏరులై పారిందనీ మద్యం ప్రియులు, మొత్తుకుంటున్నారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో గోదావరిఖని మంథని సుల్తానాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో పరిధిలో 74 వైన్ షాపులు నడుస్తున్నాయి. లైసెన్సు పొందిన 74 దుకాణాల గడువు నవంబర్ తో ముగుస్తుంది. గడువు ముగిసేలోపు ఎలాగైనా గట్టిగ సంపాదించాలి అనుకున్నారేమో.... ఆయా షాపుల పరిధిలోని బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు పెట్టారు. నిఘా లోపమా, నిద్రావస్థలో ఉన్నారో, తెలువదు కానీ, ఇప్పుడు కాదు, ఎప్పుడు ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులపై మనసు పెట్టకపోవడంతో బెల్ట్ షాపులలో ఆడింది ఆటగా పాడిందే పాట అన్నచందంగా మద్యం కల్తీ అవుతుంది. రెండు రోజుల క్రితం ఓ మద్యం ప్రియుడు పెద్దపల్లి మండలంలోని ఓ గ్రామంలో బెల్ట్ షాపు వద్ద మెన్షన్ హౌస్ రెండు క్వార్టర్లు 400 రూపాయలు ఇచ్చి తీసుకున్నాడు. కొనుగోలు చేసిన సీసాలను చూడగానే వినియోగదారుడికి పిచ్చెక్కింది. ప్రతిరోజు తాగుతుంది కల్తీ మంద అసలు మంద తేల్చుకోలేకపోయాడు. ఒక సీసా ఫుల్లుగా నింపి ఉండడం, మరొక మామూలుగా ఉండడం చూసి నివ్వరపోయాడు. ఇదే విషయం బెల్ట్ షాప్ నిర్వాహకుని అడుగుతే మేము తీసుకువచ్చిన షాపు నుండి ఇలానే వచ్చింది, మేము దీన్ని తయారు చేయడం కదా అన్నాడు.మీకు అభ్యంతరం లేకుంటే అది వాపస్ ఇవ్వండి ఇంకొకటి ఇస్తాను. ఇదే విషయం అగ్నిధారకు సమాచారం అందించగా సీసాలను పరిశీలించగా రెండు సీసాల్లో ఉన్న మందు కొలతలు తేడాగా కనిపించింది. విషయం ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న ఓ అధికారి దృష్టికి తీసుకువెళ్తే, వైన్ షాపులలో ఎక్కడ కల్తీ జరుగుతలేదన్నారు. బెల్ట్ షాపుల్లోనే ఆమందు కల్తీ జరిగి ఉంటుందన్నారు. కల్తీ మందు అమ్ముతున్న ఆ దుకాణంపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. బెల్ట్ షాప్ లపై నియంత్రణ ఏది అన్నప్పుడు, ఆ అధికారి మా దృష్టికి జిల్లాలో ఎక్కడ బెల్ట్ షాపులు నడుస్తున్నట్లు రాలేదు అనడం కోస మెరుపు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం జిల్లాలో ఊరురా వాడ వాడ వందల వేల సంఖ్యలో ఉన్న బెల్ట్ షాపులలో యదేచ్ఛగా అక్రమ కల్తీ మద్యమాలు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న, మద్యం కల్తి జరుగుతున్న పట్టించుకోనే నాథుడే లేడు, వందలాది రూపాయలు ఖర్చుపెట్టి తాగిన, ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేదు, గాలికి వదిలేసినట్లే అనేది ఇక్కడ గమనించాలి. కల్తీ మద్యం అనేది ఒక పెద్దపల్లి మండలానికే కాకుండా జిల్లాలోని అన్ని గ్రామాలలో దంద జరుగుతుంది. ప్రజల ప్రాణాలు కాపాడడానికి గ్రామాల్లో పాలకులు లేరు..! అధికారులు రారు...!! కాబట్టి మీ ప్రాణాలను మీరే కాపాడుకోండి జరబద్రం. జిల్లాలో ఎక్కడ బెల్ట్ షాపులు లేవు అనుకుంటున్నా ఎక్సైజ్ అధికారులు, ఇప్పటికైనా మేల్కొని తమ విధులకు పని చెప్పాలి, విధి నిర్వహణలో బెల్ట్ షాపులు కనిపించిన ఎట్లాగో వాటిని మూయించే సామర్థ్యం లేనప్పుడు, కనీసం కల్తీ మందు అమ్మకాలు జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టి, గట్టి చర్యలు తీసుకోవాలని, మద్యం ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.

## బిజెపి పార్టీ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తల్ మండలంలోని ముద్విన్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ నుండి 100 మంది కార్యకర్తలు హైదరాబాదులోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్య నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, ముద్విన్ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, సీనియర్ నాయకులు నక్కపోతు నర్సింహా, సురేందర్ రెడ్డి రమేష్ ,నర్సింహా,వెంకటేష్ , మరియు ముద్విన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వార్డ్ మెంబర్ కు కూడా అవకాశం ఇవ్వదు

**వనపర్తి మ్మెల్యే మేఘారెడ్డి**



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:**రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో ప్రతిపక్షాలకు వార్డు సభ్యుడు గెలిచేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా మనం కష్టపడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రం నుంచి రాకేష్, తన్వీర్ యువకుల ఆధ్వర్యంలో దాదాపు 40 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో యువకుల భవిష్యత్తు ఒక ప్రశ్నార్థకంగా మారిందని ప్రతి నిరుద్యోగి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నాడని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు.నేడు ఇందిరమ్మ రాజ్యంలో యువకులకు ఉద్యోగ కల్పన, నోటిఫికేషన్లు, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి అనేక చర్యలు చేపట్టిన నివాళులు పేర్కొన్నారు.కాంగ్రెస్ పథకాలు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పనితీరు నచ్చితాము బీఆర్ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్లో చేరుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్య రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, జిల్లా యూత్ అధ్యక్షులు వారికి ఆదిత్య, టైలర్ రవి రియాజ్ రాఘవేందర్ రామాంజనేయులు బుచ్చన్న వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 17క్రీడల లో అద్భుత ప్రతిభ



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:**వనపర్తి పట్టణంలోని మాస్టర్ మైండ్ హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్. కో–కో టోర్నమెంట్‌కు ఎంపిక కావడం పాఠశాల గర్వకారణంగా మారింది.అండర్–17 విభాగంలో జీ. రుద్ర, సి. సాయి ప్రియ, అలాగే అండర్–14 విభాగంలో పి. అకుల్ మెల్విన్, ఎం. జయశ్రీ, బి. వైశాలిలు అద్భుత క్రీడా నైపుణ్యంతో ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. గౌతం కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం. రమేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిస్తూ, “వారి కృషి, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పాఠశాలకు గర్వకారణం. భవిష్యత్‌లో రాష్ట్ర స్థాయిలోనూ విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం” అని.విద్యార్థుల విజయంతో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

## రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ మోసం

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య.**



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల పేరుతో బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని రాచూర్ మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమలు కానీ హామీలతో ప్రజలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మభ్యపెడుతున్నారని విమర్శించారు.స్థానిక ఎన్నికలు జరగకపోవడంతో గ్రామాలలో అభి వృద్ధి కుంటుపడిందని అన్నారు.ఏ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధి స్తుందని ఆయన అన్నారు.

